విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

విజయసాయిరెడ్డిని కలిసిని మంత్రి, నాయకులు

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రకాశం జిల్లా ఒంగోలు జ్యోతి ప్లాజాలో జరిగిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశానికి హాజరైన రాజ్యసభ సభ్యులు రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయి రెడ్డిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్‌తో పాటు జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, వైయస్సార్ మండల సీనియర్‌లు నాయకుడు వల్లెల ఈశ్వర్‌రెడ్డి, చిమట వెంగయ్య ఒంగోలులో మర్యాదపూర్వకంగా కలిసారు. పెద్దారవీడు మండలంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వారికి బిల్లులు చెల్లించాలని, అలాగే సచివాలయంలో పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డికి, మంత్రి అదిమూలపు సురేష్‌కు చలమారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : బుధవారం కనిగిరి డీఎస్పి రత్నాకరం రామరాజు పిసిపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. రాత్రి వేళలో దొంగతనాలు జరగకుండా గస్తీ ముమ్మరం చేయాలని, గ్రామాల్లో అనుమానిత వ్యక్తులను చూసిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని డీఎస్పీ తెలియజేశారు. డీఎస్పీ వెంట ఎస్ఐ కే మాధవరావు సిబ్బంది ఉన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన వినయ్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఒంగోలు పట్టణంలోని నిర్వహిస్తున్న నియోజకవర్గాల సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఒంగోలు వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ ఎంపీ విజయసాయిరెడ్డిని హనుమంతుని పాడు మండలానికి చెందిన ఒంగోలు పట్టణ ఏడిఈ గాయం వినయ్‌కుమార్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కృపారావు, డిపిఓ జాలిరెడ్డిలు మంగళవారం ఒంగోలులో నిర్వహిస్తున్న నియోజక వర్గాల సమావేశంలో మర్యాద పూర్వకంగా కలసి ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని హనుమంతునిపాడు మండల ఎస్సై పులి శివ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై శివ నాగరాజు మాట్లాడుతూ 19వ తేదీ నుండి వినాయక చవితి వేడుకలు జరుపుకునే వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని అలానే విగ్రహ ప్రతిష్ట పందిళ్లు లేదా మండపాలు ఏర్పాటు చేసేవారు 5మందితో కమిటీ ఏర్పడి పోలీసులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా నిబంధనలకు ప్రకారం ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్లకు అనుమతి ఉంటు ందన్నారు. అలానే రాత్రి వేళల్లో మండపాలు వద్ద కమిటీ సభ్యులు కాపలాగా ఉండాలన్నారు.అలానే మండల ప్రజలం దరూ కూడా పోలీసు వారికి సహ కరించాలని ఎస్సై పులి శివ నాగరాజు కోరారు.

హైదరాబాదు వెళ్లి పింఛను అందజేసిన వలంటీర్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని కాట్రగుంట గ్రామానికి చెందిన చర్మకార పింఛన్దారుడు గొంగటి బోయేజు ఇటీవల హైదరాబాద్ వెళ్లి రాలేక పోయారు స్పందించిన కాట్రగుంట గ్రామానికి చెందిన వాలంటీర్ గొంగటి విజయరావ్ హైదరాబాద్ వెళ్లి బోయేసుకు రూ 2750 లు పింఛన్ నగదును అందజేసి తన వృత్తి ధర్మాన్ని చాటుకున్నాడు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పెద్దరావిపాడు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ధారా శ్రీనివాసరావు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు పాత్ర కీలకమన్నారు. నిబద్ధతతో పని చేసి విద్యార్థులను తీర్చిదిద్దడంలో ప్రజల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. జిల్లాస్థాయి ప్రతిభ పురస్కారం అందుకోవడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి శ్రీమన్నారాయణ, మంచు హనుమంతరావు, కొమ్మాలపాటి బుజ్జి, బందారు చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్జేడి ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-కంభం : కంభం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయాన్ని బుధవారం ఆర్జేడి వి.ఎస్. సుబ్బారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పాఠశాలల ప్రగతి, నాడు నేడు అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. మండలంలోని విద్యార్థుల స్థూల నమోదు నిష్పత్తి, స్కూల్ డ్రాప్ ఔట్ మరియు సిస్టమ్ డ్రాప్ ఔట్ తదితర వివరాలపై ఆరా తీశారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో ఆయా విభాగాలలో వీర్ గాథ 0.3 రిజిస్ట్రేషన్ మరియు అప్లోడ్ ప్రక్రియలు పూర్తి చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో డివై ఈఓ.చంద్రమౌళీశ్వర్, ఎంఈఓ 1,2 బి.మాల్యాద్రి, శార్వాణి, సిఆర్పీలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి మరింత భద్రత 'జగనన్న సురక్ష'

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజల ఆరోగ్యానికి మరింత భద్రత కల్పించి వారి పరిస్థితిని నిరంతరం సమగ్రంగా పర్యవేక్షించేలా 'జగనన్న ఆరోగ్య సురక్ష' అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. దీనికి సంబంధించిన ప్రక్రియ ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు. సన్నాహాలుపై బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబుతో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఇందులో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం ద్వారా ఇప్పటికే క్షేత్రస్థాయిలోనే ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, వీటిని మరింత విస్తృత పరిచేలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు. ఇందులో భాగంగా వలంటీర్ల సహకారంతో ఏ.ఎన్.ఎం.ల ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలందరి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అనారోగ్యంతో ఉన్న ప్రజలను గుర్తించి సంబంధిత వివరాలతో ఏఎన్ఎంలు ప్రత్యేకంగా కేసు షీట్స్ తయారు చేస్తారన్నారు. బీ.పీ, షుగర్, రక్తం, కఫం, మూత్రం, తదితర ఏడురకాల పరీక్షలను కూడా ఇంటి వద్దే నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఇలా 15 రోజులపాటు ప్రతి ఇంటికీ వెళ్లి ఈ విధమైన ఆరోగ్య సర్వే, ప్రాథమిక పరీక్షలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో, పట్టణ ప్రాంతాలలో యు.హెచ్.సి. పరిధిలో ఈ నెల 30వ తేదీ నుంచి వచ్చే నెల 30వ తేదీ వరకూ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ శిబిరాలు ఏర్పాటు చేసే తేదీలను వాలంటీర్ల ద్వారా టోకెన్లు ఇచ్చి ప్రజలకు తెలియచేస్తామన్నారు. ఈ విధంగా జిల్లాలో 556 శిబిరాలు నిర్వహణకు ప్రణాళిక రూపొందించామన్నారు. కేసు షీట్స్ ద్వారా గుర్తించిన అనారోగ్యాలను బట్టి అవసరమైన స్పెషలిస్ట్ డాక్టర్ల ద్వారా ఈ శిబిరాలలో వైద్య సేవలు అందిస్తామని వివరించారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి అవసరమైన ఔషధాలను ఈ శిబిరాలలో అందజేస్తారని, మరింత వైద్యం అవసరమైతే పైస్థాయి ప్రభుత్వ ఆసుపత్రులకు, పరిస్థితిని బట్టి ప్రైవేటు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు రోగులను పంపుతామని వివరించారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో ఆరోగ్య సర్వే, వైద్య శిబిరాల నిర్వహణ విజయవంతంగా నిర్వహించేలా చర్యలు తీసు కుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. గతంలో సుమారు 1100గా ఉన్న ఆరోగ్యశ్రీ సేవలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 3200లకు పైగా పెంచారని తెలిపారు. ఈ నాలుగేళ్ల కాలంలో రాష్ట్రంలో 60 వేల మంది డాక్టర్లను, వైద్య సిబ్బందిని భర్తీ చేసి వైద్య రంగాన్ని బలోపేతం చేసినట్లు చెప్పారు. విలేజ్ హెల్త్ క్లినిక్ ల నుంచి బోధనాసుపత్రుల వరకు ప్రతి స్థాయిలోనూ నాడు-నేడు పథకంలో అవసరమైన నిర్మాణ పనులను చేపట్టి మౌలిక వసతులను పెంచినట్లు వివరించారు. నాణ్యత విషయంలోనూ రాజీ లేకుండా మంచి ఔషధాలను రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ఈ వైద్య శిబిరాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వైద్యాధికారి శ్రీమతి రాజ్యలక్ష్మి, ఐ.సి.డి.ఎస్.పి.డి. మాధురి, డి.ఈ.ఓ. వి.ఎస్.సుబ్బారావు, జడ్పీ సి.ఈ.ఓ.జాలిరెడ్డి, డి.ఐ.ఓ. పద్మజ, డి.సి.హెచ్.ఎస్. ఎస్.ఎన్.మూర్తి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

అమూల్ పాల కేంద్రాలకు పాలు పెంచేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ పాల కేంద్రాలకు ఎక్కువ పాలు పోసే విధంగా కృషి చేయాలని ఎంపీడీవో ఎన్‌వివిఎల్ హనుమంతరావు అన్నారు. మండలంలోని తమ్మలూరు గ్రామంలో బుధవారం వైకెపి ఎపిఎం ఎం హనుమంతరావు అధ్యక్షతన జగనన్న పాలవెల్లువ పై పాడి రైతులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల గ్రూపులలో ఉన్నటువంటి పాడి రైతులకు ప్రభుత్వం పిడిసిసి బ్యాంకుల ద్వారా గేదెకు ఒక లక్ష ఒక 1 వేయ్యి 300 రూపాయలు, ఆవుకు 85 వేల రూపాయలు బ్యాంకుల ద్వారా రుణం అందిస్తుందన్నారు. ఇలాంటి అవకాశాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. గ్రామంలోని మహిళా సంఘాలు, వివో ఏలు, వాలంటరీలు, పంచాయతీ కార్యదర్శులు పాడి రైతులతో మాట్లాడి పాలు పెంచేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు కాశిరెడ్డి, విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, సీసీ గురవయ్య పాల్గొన్నారు.

ఇక ఊరురా ఉద్యమమే

- చంద్రబాబు అక్రమ అరెస్టుపై టీడీపీ ఉద్యమబాట
- జగన్ కక్షగట్టిన వైఖరిపై కరపత్రాలతో ప్రచారం
- అన్ని నియోజకవర్గాల్లో రిలే దీక్షలు
- చంద్రబాబు అరెస్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర-కనిగిరి : చంద్రబాబు అక్రమ అరెస్టుపై ఉద్యమం మరింత తీవ్రతరం చేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. కక్ష కట్టి చంద్రబాబును అరెస్టు చేసిన విధానాన్ని ఊరూరా ఉద్యమం ద్వారా వివరించడానికి సన్నద్ధమైంది. జిల్లా ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టాలని సైతం నిర్ణయించింది. ఈ మేరకు 'బాబుతో నేను' పేరుతో కార్యచరణ చేపట్టింది. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఐదు రోజులుగా జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు భగ్గుమంటున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు సమిపమిస్తున్న నేపథ్యంలో కొంతకాలంగా తెలుగుదేశం పార్టీ మరింత స్పీడ్ పెంచింది. ఒకపక్క అధినేత చంద్రబాబును జనంలో తిరుగుతుండగా ఆయన సభలకు భారీగా జనం పోటెత్తారు. మరోపక్క లోకేష్ పాదయాత్రతో జనంలో ఉంటున్నారు. వీరిద్దరి కార్యక్రమాలకు జనం నుంచి స్పందన భారీగా ఉండటంతో అధికార వైసీపీకి వణుకు పుట్టింది. దీంతో స్కిల్ డెవలప్మెంట్ కేసు పేరుతో చంద్రబాబును ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని తెలుగుదేశం పార్టీతో పాటు జిల్లా ప్రజల్లో విపరీతంగా ప్రచారం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గాల ప్రజలు చంద్రబాబు అక్రమ అరెస్టుపై చర్చించుకుంటున్నారు. అటు టిడిపి సైతం చంద్రబాబు అరెస్ట్ కు వ్యతిరేకంగా ఐదు రోజులుగా ఆందోళనలు నిరసనలు రోడ్డెక్కి పోరాడుతున్నారు. ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతం చేయాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ఇందుకోసం 'బాబుతో నేను' కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ మేరకు ప్రకాశం జిల్లాల నియోజకవర్గ ఇన్చార్జిలతో ఇప్పటికే సమావేశం నిర్వహించి కార్యాచరణ సిద్ధం చేశారు. అందులో భాగంగా బుధవారం నుంచి జిల్లాలో ఉద్యమ తీవ్రతను పెంచుతున్నారు. తొలి దశ కింద నియోజకవర్గ కేంద్రాల్లో రిలే దీక్షలు చేపట్టనున్నారు. తర్వాత నియోజకవర్గంలో ఒక మండలంలో మిగిలిన మండలాల నేతలంతా కలిసి రిలే దీక్షలు చేపట్టనున్నారు. అదే సమయంలో ఇంటింటికి తిరిగి జగన్ ప్రభుత్వం అరాచకాలను చంద్రబాబుపై కక్షగట్టి అక్రమ కేసులతో జైలుకు పంపిన విధానాన్ని కరపత్రాల ద్వారా రూపంలో పంపిణీ చేసి వివరించనున్నారు. దీక్ష శిబిరాల వద్ద తీర్మానాల బోర్డులో ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది. అదే సమయంలో చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణకు సైతం చేపట్టనుంది.

ఉత్సాహంగా ఆటల పోటీలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల స్థాయిలో ఆటల పోటీలు రెండవ రోజు బుధవారం ఉత్కంఠంగా సాగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత మాట్లాడుతూ పోటీలను విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయిలో ఆటలు ఆడాలని ఆమె కోరారు. ఆటల పోటీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 600 మీటర్ల 14బాలురు ఒగులూరి గోపీ చంద్ (ఫస్ట) పురిమెట్ల, కే.పురుషోత్తం (సెకండు)ఈదర, బాలికల విభాగంలో షేక్ సోఫియా(ఫస్ట్) ఆదర్శ పాఠశాల ముండ్లమూరు, కే.శ్రావణ సాయి (సెకండ్) మారెళ్ళ, పి అనురాధ(ఫస్ట్) మారెళ్ళ, బైలడుగు కీర్తన (సెకండ్) ఉమా మహేశ్వరపురం, రిలే 400 అండర్ 17 బాలురు ముండ్లమూరు, మారెల్లా, పూరిమెట్ల, అండర్ 14 బాలురు 400 రిలే పూరిమెట్ల, ముండ్లమూరు, మారెళ్ళ, బాలికలు మారెళ్ళ, ముండ్లమూరు, ముండ్లమూరు, 800 మీటర్ల అండర్ 17 బాలికలు, జి రవికుమా రీఈ దర(ఫస్ట్) బిజ్జం శ్రీలక్ష్మి (సెకండ్) ముండ్లమూరు, బాలుర విభాగంలో బిజ్జం శివారెడ్డి (ఫస్ట్) ముండ్లమూరు, ఎస్ వెంకటేశ్వర్లు (సెకండు) పూరిమెట్ల. 1500 మీటర్ల అండర్ 17 బాలురు, డి అంకమ్మ రావు(ఫస్టు) మారెళ్ళ, మల్లు అనిల్ కుమార్ రెడ్డి (సెకండ్) ఉమామహేశ్వరపురం, బాలిక విభాగంలో నల్లబోతుల గౌతమి (ఫస్ట్) ఉమామహేశ్వరపురం, టీ త్రివేణి (సెకండ్) ఈదర, రిలే 400 17 బాలురు, ముండ్లమూరు, ముండ్లమూరు, బాలికలు విభాగంలో ఈదర, ఉమామహేశ్వరరావు, ముండ్లమూరు, 100 అండర్ 14 బాలికలు షేక్ సోఫియా (ఫస్ట్) ముండ్లమూరు ఆదర్శ పాఠశాల, పి.అనురాధ(సెకండ్) మారేళ్ళ, బాలుర విభాగంలో వి సతీష్ కుమార్ (ఫస్ట్) పూరిమెట్ల, ఎస్ బాల మహేష్ (సెకండ్) పూరిమెట్ల, 100 మీటర్ల అండర్ 17 బాలికలు, కే.సునీత (ఫస్ట్) ఈదర, గండి అలేఖ్య(సెకండ్) ముండ్లమూరు, బాలుర విభాగంలో కాకునూరి వంశీ (ఫస్ట్) ముండ్లమూరు, వి భాష (సెకండ్) మారెళ్ళ, 400 మీటర్ల అండర్ 14 బాలికలు కే.అలకనంద (ఫస్ట్)మారెళ్ళ, పీవీ త్రివేణి(సెకండ్) ఈ దర, బాలుర విభాగంలో వరగాని శ్యామ్ సన్ (ఫస్ట్) ముండ్లమూరు, బత్తుల సుభాష్ (సెకండ్)మారేళ్ళ, 400 మీటర్ల అండర్ 17 బాలికలు, జి రవికుమార్ (ఫస్ట్) ఈ దర, సత్తారు గృహలక్ష్మి (సెకండ్) ముండ్లమూరు, బాలుర విభాగంలో ఎస్ చిన్నబ్రహ్మం (ఫస్ట్)పూరిమెట్ల, మల్లు అనిల్ కుమార్ రెడ్డి (సెకండ్) 200 మీటర్ల అండర్ 14 బాలికలు కే శ్రావణ సాయి (ఫస్ట్)మారెళ్ళ, పి అనురాధ (సెకండ్) మారెళ్ళ, బాలుర విభాగంలో ఎం బాల మహేష్ (ఫస్ట్) పూరిమెట్ల, సిహెచ్ మల్లికార్జున(సెకండ్) మారెళ్ళ, 200 మీటర్ల అండర్ 17 బాలికలు కే సునీత (ఫస్ట్) ఈ దర, ఎడమ కంటి యమునా (సెకండ్) ముండ్లమూరు, బాలుర విభాగంలో కాకునూరి వంశీ (ఫస్ట్) ముండ్లమూరు, ఏనుముల సాయి చరణ్ (సెకండ్) ముండ్లమూరు, ఆటల పోటీలలో గెలుపొందారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ జి భావన్నారాయణ, జి సుజాత, రాముడు, విజయకుమార్, తులసి ప్రసాద్, హెచ్ఎం శ్రీనివాసరావు, హెచ్ఎం సుబ్బారావు. పాల్గొన్నారు.

మహాసభని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ మహాసభ ఈ నెల 15వ తేదీ శుక్రవారం దొనకొండ మండలం రుద్ర సముద్రం గ్రామంలో జరుగుతుందని, ఈ మహాసభను జయప్రదం చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూపల్లి కోటేశ్వరరావు దర్శి నియోజకవర్గం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి కోటం శెట్టి హనుమంతరావులు కోరారు. బుధవారం దర్శి నగర పంచాయతీ గుజ్జుల సరలాదేవి భవన్ లో దర్శి నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ మహా సభ కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సరైన వర్షాలు కురవక వ్యవసాయ కూలీలకు పనులు దొరకక అర్థాకలితో జీవిస్తున్నారని వారు తెలిపారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టాలనుఅమలు చేయాలని, కనీస అవసరాలు సమకూర్చాలని వారు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం జిల్లా వ్యాప్తంగా సక్రమంగాఅమలు కావడం లేదని 200రోజులు పని దినాలు చూపించాలని, రోజు వేతనం 300 రూపాయలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ మహా సభలలో భవిష్యత్తు కార్యక్రమాలు, నూతన కమిటీ ఎన్నిక, ఇంకా పలుకార్యక్రమాల పై చర్చించనున్నట్లు వారు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ ఈనెల 17వ తేదీ ఆదివారం ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో నిర్వహించనున్నట్లు, అలాగే రాష్ట్ర మహాసభలు బాపట్ల పట్టణంలో 25, 26, 27, తేదీల్లో నిర్వహించినట్లు 25వ తేదీ కూలీ దండు భారీ ప్రదర్శన,సాయంత్రం బహిరంగ సభ జరుగుతుందని వ్యవసాయ కార్మికులు వేలాదిగాపాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లూరి చిన్న అంజనేయులు, అంబటి సుబ్బారెడ్డి,కె ఆదినారాయణ, జి కాశిరెడ్డి, ఎస్ రామాంజి యాదవ్, వెంకటరావు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ గవర్నరుకు పోస్టుకార్డులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : తెలుగుదేశం పార్టీ అధినేత మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చెయడంపై ఖండిస్తూ యర్రగొండపాలెం యూత్ సోసైటి బహుజన ఐక్యవేధికను కలుపుకొని పోరుబాట పట్టారు. యర్రగొండపాలెం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయం ఆవరణలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉధ్యమం చేపట్టారు. 4 సంవత్సరాలుగా సుదీర్ఘ రాజకీయాలలో ఉన్నతంగా మహోన్నతంగా మచ్చలేకుండగా మలిగిన ఆ మహానాయకునికి మరక అంటించి అక్రమంగా జైలుకు పంపడంపై జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుపుతూ సోసైటీ తరుపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నకు లేఖ రాయడంతో పాటు వందల ఉత్తరాలు రాయాలంటూ పిలుపునిచ్చారు. పట్టణంలోని అన్ని పార్టీల నాయకులతో పాటు బహుజన ఐక్యవేదిక ముస్లీం సోసైటికి అండగానిలిచి పోస్టుకార్డులను రాసారు. పట్టణంలో ప్రతి ఒక్కరు ప్రభుత్వ దమన కాండను ఖండిస్తూ పోస్టుకార్డు రాయాలని పలువురు పిలుపునిచ్చారు. అన్ని పార్టీలు కలిసి దాదాపుగా వందల పోస్టు కార్డులు రాసి ఆంధ్రప్రదేశ్ గవర్నరుకు పోస్టఫీసులో పంపించి తమ నిరసన తెలిపారు. పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ. సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య తెలిపారు. సీపీఐ నాయకులు క్రృష్ణగౌడ్, బహుజన ఐక్యవేధిక నాయకులు కోటా డేవిడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘనసత్కారం

విశాలాంధ్ర-తర్లుపాడు : తర్లుపాడు మండలం లోనికేత గుడిపి పంచాయతీ పరిధిలో గల చెరువుకింది పల్లి మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రమణా రెడ్డి, ఎస్‌సి కాలనీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రఫీని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినందుకు అలాగే మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మహబూబ్ బిని కేతగిడిపి పంచాయతీ సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ అధ్యక్షతన ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల రెండవ విద్యాశాఖ అధికారి అచ్యుత సుబ్బారావు,అదేవిధంగా యూపీ స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ చెవుల రమేష్ శాలువాతో పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి స్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ విజయ శేఖర్ వైఎస్ఆర్‌పి నాయకులు నూనె కోటిరెడ్డి సచివాలయం కన్వీనర్ పొందూరు మల్లారెడ్డి పాఠశాల సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-కనిగిరి : పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు. బుధవారం గురువాజీపేట సెక్టార్‌లోని లింగారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో పోషక వారోత్సవాలపై అవగాహన కల్పించారు. వైయస్సార్ పోషన్ కిట్లు, పాలు, గుడ్లు, బాలామృతం, ఆకుకూరలు, చిరుధాన్యాలతో తయారైన వంటకాలను ప్రదర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే వైయస్సార్ పోషణ కిట్లు, వాటిలో ఉండే సజ్జ, జొన్న, రాగి పిండి, వేరుశెనగ చిక్కీలు, ఖర్జూరాలు, పాలు, గుడ్లు, బాలామృతం, మూడో ఆరు సంవత్సరాల పిల్లలకు వండి పెట్టే ఆహారం విధిగా తీసుకోవాలన్నారు. వీటివల్ల రక్తహీనత తగ్గుతుందని, వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని, ఆకుకూరలు, చిరుధాన్యాలతో తయారు చేసుకునే వంటల్ని పిల్లలకు తల్లులు, బాలింతలు తీసుకోవడంవల్ల పుట్టే పిల్లలకు, పెరిగే పిల్లలకు ఎలాంటి అనారోగ్యానికి గురిగారన్నారు. పల్లెలలో ఎక్కువమంది రక్తహీనత గురవుతున్నారని దాని నివారించాలంటే పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగార్జునరెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్‌బిసిసి కోఆర్డినేటర్ కిరణ్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు సరస్వతి, ధనలక్ష్మి, జ్యోతి, ఆయాలు, తల్లులు, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వం నూతనముగా మంజూరు చేసిన పింఛన్లను మండలంలోని ఇనిమెర్ల గ్రామంలో బుధవారం సర్పంచ్ సిద్ధ మూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాజా నాయబ్ రసూల్‌లు హాజరయ్యారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు మాట్లాడుతూ పింఛన్ కోసం అర్హత కలిగిన ఏ ఒక్కరు ఇబ్బంది పడకూడదన్నారు.

దళిత మహిళలపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-పిసిపల్లి : పీసీపల్లి మండలం గోదేవారిపాలెం గ్రామానికి చెందిన గుడిపూడి సువార్తమ్మ మరియమ్మ నాగలక్ష్మిలపై దాడికి పాల్పడిన కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లి పంచాయతీ వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన నాలి చెంచయ్య కుటుంబ సభ్యులు దాడి చేసిన సంఘటన పాఠకులకు తెలిసిందే. ఇదే అంశంపై విశాలాంధ్ర దినపత్రికలో మంగళవారం మహిళలపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అనే కథనానికి స్పందించిన అధికారులు దళిత మహిళపై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే మాధవరావు తెలియజేశారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన M/s.అధిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ABFL-STSL)విజయవాడ బ్రాంచివారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు వద్దకు ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌను, గద్దల గుంట పాలెం, డోర్.నెం. 2-1-284 కాపురస్తులు రవ్వ సుబ్బారావు గారి భార్య సీతమ్మ గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని డిటో గ్రామ కాపురస్తులు దండే తాయారమ్మగారి వద్ద నుండి ది.09-09 -2004న విక్రయ దస్తావేజు నెం.5113/2004 యస్.ఆర్.ఓ. ఒంగోలు ద్వారా విక్రయం పొంది సర్వహక్కులతో అనుభవించుచున్న ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. సదరు ఆస్తిలో చ.గ.120లను తన భర్త అయిన రవ్వా సుబ్బారావు గారికి ది.14-02-2008న దఖలు ద.నెం.898/2008 యస్.ఆర్.ఓ.ఒంగోలుగా దఖలు చేసియున్నారు. తదుపరి సదరు దఖలు దస్తావేజును రద్దుపరచుచూ ది.07-07-2023న రద్దు దస్తావేజు నెం.8947/2023 యస్.ఆర్.ఓ. ఒంగోలుగా రద్దుచేసిన దరిమిల సదరు చ.గ.120లు కూడా సీతమ్మ గారికి సంక్రమించియున్నది. అట్టి ఆస్తి తాలూకు దఖలు ద.నెం.898/2008 యస్.ఆర్.ఓ ఒంగోలు గల దస్తావేజు పోయినదని, దొరకలేదని, దొరికినవారు తెచ్చి ఇవ్వగలరని చెప్పుచూ నాక్లయింటును ఋణంకొరకు సంప్రదించి యున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గాని, పోయిన దస్తావేజుపై గాని, మంజూరుచేయు ఋణముపై గాని ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్కేవి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:ప్రకాశం డి॥, ఒంగోలు రి.డి & స.రి. యిలాకా, ఒంగోలు మున్సిపాలిటీ, ఒంగోలు నగర పరిధిలోని గద్దలగుంట సందలి, 1వ వార్డు, 14వ బ్లాకు, టి.యస్. నెం.706/3రులో డోరునెం.2-1-284రు సమీపముగా చ.గ.240లు గల స్థిరాస్తికి హద్దులు:తూర్పు: చిలకపాటి నరసింహం గారి ఇల్లు, దక్షిణం: చెంగలశెట్టి రమణమ్మ గారి డాబా ఇల్లు, ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం:చెంగలశెట్టి సుబ్బమ్మ గారు యితరులకు విక్రయించిన స్థలం.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ, తేది: 13-09-2023

చిల్లచెట్ల తొలగింపు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నుండి చేర్లోతండా వరకు రోడ్డుకు ఇరువైపుల ముళ్ళచెట్లతో రహదారి ముసుకొనిపోయి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో రాష్ట్ర పురపాలక పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తన సొంత నిధులతో ప్రొక్లెన్ పంపించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను తొలగించే పనులను ప్రారంభించారు. ఈ పనులను జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాములు నాయక్, వీరయ్య, చిన్న మంత్రు నాయక్, యోగే నాయక్, కాశీ నాయక్, మల్లయ్యలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని పసుపుగల్లు గ్రామంలో ప్రభుత్వ నూతనంగా మంజూరు చేసిన 38 మందికి పింఛన్లను గ్రామ సర్పంచి వరగాని బాల సుందర రావు, ఉపసర్పంచి బిజ్జం జ్యోతి కృష్ణారెడ్డిలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ జగనన్న సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అర్హత ప్రామాణికంగా కుల మత రాజకీయాలకు అతీతంగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. పేదల పక్షాన ప్రభుత్వం అధికారులు నిలబడి అర్హులకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడం మనమందరం గర్వించదగ్గ విషయం అన్నారు. ఎవరైనా అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే నేరుగా సచివాలయం వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఆధారంగా వివరాలు ఆధారంగా విచారణ చేసి అర్హులు ఉంటే పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోనంపి బద్వీడు గ్రామంలో ఈ నెల 15వ తేది శుక్రవారం వైస్సార్ ఆరోగ్యశ్రీ మెడికల్ క్యాంపు జరుగును. ఈ మెడికల్ క్యాంపుకు ఒంగోలు నుండి అనీష్ కిడ్నీసెంటర్ వారు అలాగే యంపీయం ఆర్థోపెడిక్ హాస్పిటల్ వారు వస్తున్నారు. కిడ్నీ జబ్బులకు అలాగే ఎముకలు, నరాలు, కీళ్ల వ్యాధులకు ప్రత్యేకంగా చూడబడును. అన్నిరకాల జబ్బులకు ఉచితంగా చూచి ఉచితంగా మందులు పంపిణీ చేయబడునని వైస్సార్ ఆరోగ్యామిత్ర మందగిరి చంద్రశేఖర్, మార్కాపురం.టీమ్ లీడర్. హెప్సిబా, ఆరోగ్య మిత్ర సాంబయ్య ఒక ప్రకటనలో తెలియజేసారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'కు ప్రజల్లో ఆదరణ

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం పట్టణంలో 35 బ్లాక్‌లో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అనేక ప్రభుత్వ కార్యక్రమాలను అమలు పరుస్తున్నారని అన్నారు ముఖ్యంగా విద్యా దీవెన, అమ్మఒడి పథకం ద్వారా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని అన్నారు. పట్టణ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో మంచినీటి కోసం పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటింటికి మంచినీరు అందిస్తూ ముందుకు వెళ్తుందని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం ఏరియాలో వైద్య రంగాన్ని ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతూ జిల్లాలో రెండో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఈ కళాశాల ప్రారంభం కానుందని అన్నారు. పట్టణంలోని ప్రతి వ్యక్తికి మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిలు అన్నారు. 35వ బ్లాక్ వైసిపి పార్టీ ఇన్చార్జి గుంటక వనజాక్షి చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె. ఇస్మాయిల్ వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శులు శేషయ్య, పత్తి రవిచంద్ర, మున్సిపల్ కౌన్సిలర్లు బుసెట్టి నాగేశ్వరరావు, కె నగేష్, కొత్త కృష్ణ, దొడ్డ భాగ్యలక్ష్మి, దూదేకుల ప్రసాద్, దారి వేముల హర్షిత బాబి, వైసీపీ నాయకులు ఎం ఉత్తంకుమార్ పాల్గొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తొలిసారిగా ఎమ్మెల్యే కెపి, వైసిపి జిల్లా నేత జంకె లు కలిసి పాల్గొనడంతో వైసిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం

- చంద్రబాబు అరెస్టు హేయం
- రాజకీయ కోణంలోనే చంద్రబాబు అరెస్టు
- సైకో పాలనను రాష్ట్రం నుండి తరిమివేద్దాం
- సీపీఐ నాయకుల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగ విలువలను కాలరాస్తూ ఏపిలో జగన్‌పాలన సాగిస్తున్నారని, రాజకీయ కోణంలోనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అప్రజాస్వామ్యక పద్ధతిలో అరెస్టు చేశారని, సీపీఐ చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ ఒంగోలు నగర నాయకులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ చేపట్టిన టిడిపి రిలే నిరాహార దీక్షలు బుధవారం ప్రారంభించారు. సీపీఐ ఒంగోలు నగర సమితి వీరి దీక్షలకు సంఘీభావం తెలిపింది. సీపీఐ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్ పాలనను చూసి విసిగి వేశారన ప్రజలకు ప్రతి పక్షాలవైపు మొగ్గు చూపుతున్నారన్నారు. దీంతో ఓర్వలేని జగన్ ప్రతిపక్షాలను భయపెట్టేందుకే చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పాలన పై దృష్టి సారించుకుండా ప్రతిపక్షాలను లోంగతీసుకునేందుకే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.అందులో భాగంగానే ప్రతిపక్షాలు ఎటువంటి నిరసన చేయకుండా జిఓ నంబర్ 1ని వెలుగులోకి తెచ్చి ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నించారన్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో వైసీపీని తరిమికొట్టేందుకు సన్నదం కావాలని పిలుపునిచ్చారు. దీక్షలలో కూర్చున్న టిడిపి నాయకులకు, కార్యకర్తలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, ఎస్‌డి సర్దార్, ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, కొత్తకోట వెంకటేశ్వర్లు, కూనంనేని నాగార్జున ,టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరరావు, ఆళ్ల వెంకటరత్నం పాల్గొన్నారు.

'ఉగ్ర' ఆధ్వర్యంలో రిలే దీక్షలు

విశాలాంధ్ర-కనిగిరి : మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ బుధవారం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు జరిగాయి. ఉగ్ర మాట్లాడుతూ చంద్రబాబును అరెస్టు చేయటం జగన్ వికృత ఆలోచన అని అన్నారు. చంద్రబాబు పై పెట్టిన తప్పుడు కేసును ప్రజాక్షేత్రంలో ఎండగట్టి వైకాపాను బంగాళా ఖాతంలో కలిపేస్తామని ధ్వజమెత్తారు. పాలకుడు అవినీతి పరుడు అయితే నీతిమంతులు జైలు పాలవుతారని ఫిడేల్ కాస్ట్రో చెప్పినట్లు వైకాపా ప్రభుత్వ రాజకీయ కుట్రలకు చంద్రబాబు నాయుడిని నిందితుడుగా చేర్చారన్నారు. రేపటి రోజున విజయం సాధించేది చంద్రబాబు అని ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం ముందుకు నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీ నంబుల వెంకటేశ్వర్లు, ముచుమురు చెంచిరెడ్డి, బారెమాన్, తమ్మినేని సురేంద్రారెడ్డి తెలుగు మహిళలు అరుణ, నీరజ, వాజీద,కరీమున్నీసా, తులసి, రవణమ్మ, పార్వతి, ధనలక్ష్మి, ఫాతిమా, లక్ష్మీదేవి, దుర్గ, స్వప్న పాల్గొన్నారు.

బాబు తోడుగా గిద్దలూరులో రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గిద్దలూరు : టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టను ఖండిస్తూ ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం బాబుకు తోడుగా అనే నినాదంతో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నల్ల కండువాలు వేసుకొని ప్లకార్డులతో దీక్షలు కొనసాగించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అక్రమం అని ఓటమి భయంతోనే జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి చర్యలు చేపడుతున్నారని ప్రజాస్వామ్య దేశంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు.ఈ రిలే నిరాహార దీక్షలలో పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు పందిళ్ళపల్లి శ్రీనివాసులు,కాపునాయకులు ఎలిశెట్టి వెంకటప్ప,ఉలాపు బాల చెన్నయ్య, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా, ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు,బద్రి బాషా, గిద్దలూరు మధు,చిలకల రమణ,ఇస్లావత్ అశోక్ నాయక్,దూదేకుల నాయబ్ ఖాజా, గువ్వల రంగ నాయకులు, యల్లా అశోక్, ముద్దార్స్ రాము, పిడతల రవితేజ, మూల వెంకట రామిరెడ్డి, ఎస్.రమేష్, దూదేకుల దస్తగిరి, బొర్రా రాఘవేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

చంద్రబాబు కోసం పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల నుండి క్షేమంగా బయటపడి ప్రజా క్షేత్రంలోకి రావాలని ఆకాంక్షిస్తూ సి.ఎస్.పురం మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ఆధ్వర్యంలో సిఎస్ పురంలోని శివాలయం లోని చంద్రమౌళేశ్వర స్వామి, కామాక్షమ్మ తల్లి దేవాలయంలో మరియు వడ్డిపాలెం లోని శ్రీ శ్రీ శ్రీ రాచూరి పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ మండలపార్టీ అధ్యక్షులు బొమ్మనాబోయన వెంకటేశ్వరు (వెంగయ్య) మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నటువంటి విజనరీ నాయ కుడు చంద్రబాబు నాయుడుని అక్రమంగా, అనైతి కంగా అరెస్టు చేయించి జగన్మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నాడని తెలియజేశారు. స్కిల్ డెవల ప్మెంట్ ప్రాజెక్టులో ఎటువంటి పొరపాట్లు జరగలేదని డిజైన్ టెక్ చైర్మన్ వికాస్ తెలియజేశారని నరేంద్ర మోదీ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్‌లో ఎలాంటి ప్రతిపాదనలు చేశామో ఆంధ్రప్రదేశ్లో కూడా వాటిని అనుసరించామని ఆయన తెలియజేసారని దీనిని బట్టే ప్రజలందరికీ చంద్రబాబు నాయుడు నిజాయితీ ఏమిటో అర్థమవుతుందని రాజా మాస్టర్ తెలియజేశారు. వైసిపి వాళ్లు ప్రజలను చేస్తున్న అన్యాయాలను అక్రమాలను ప్రశ్నిస్తున్న నాయకులపై అక్రమ కేసులు బనాయించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని పైశాచిక ఆనందం పొందుతున్నారాన్నరు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

పట్టణ ఉప సర్పంచ్ వైవీ సాయికిరణ్

విశాలాంధ్ర-పామూరు : పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని మండల వైసీపీ యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అల్లూరి రాగమ్మ అధ్యక్షతన నూతన్ పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. సాయికిరణ్ మాట్లాడుతూ పేద బడుగు బలమైన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల రూపంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి వి బ్రహ్మానందరెడ్డి, బీసీ సెల్ నాయకులు చల్ల సుబ్బారావు, షేక్ జిలాని, ఓగూరి ఏడుకొండలు, ఎం ఎయిటీ నాయబ్ రసూల్, షేక్ కూడగుంట్ల నాయబ్ రసూల్, నీరు కట్టు రసూల్, జయమ్మ, జాజం శ్రీరాములు, యాట రాఘవేంద్ర, ఎస్సీ సెల్ నాయకులు బంక ఏబు, గద్దె శేషు పాల్గొన్నారు.

బాధలలో నెమ్మదిచ్చేది వాక్యమే

చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డీపీ యేసయ్య

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : వాక్యము ఆత్మీయంగా బ్రతికిస్తుంది. బాధలలో నెమ్మదినిస్తుందని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డిపి యేసయ్య అన్నారు. పెద్ద దోర్నాల మండల క్రిస్టియన్స్ పాస్టర్స్ ఇవాంజలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఎగువచెర్లో పల్లెలో సువార్తికుల సదస్సు జరిగింది. యూనియన్ గౌరవాధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షత వహించారు. చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఇవాంజలిస్ట్ డిపి యేసయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరి జీవితాలకు అనుసరణీయము ఆదర్శనీయమని అన్నారు. ఈయన దేవుని ప్రవక్త, దేవుని కుమారుడని, పరిశుద్ధుడిని అనేకులు నమ్మారని వాక్యము వివరించారు. గౌరవ అధ్యక్షుడు బొప్పూరి ప్రభుదాసు మాట్లాడుతూ మనం ఇంకనూ పాపులమై ఉండగా సిలువ మరణము ద్వారా రక్తము చిందించి పాప విమోచన కలిగించిన ఏసుక్రీస్తుకు స్తోత్రాలు చెల్లించు వారిగా ఉండాలని కోరారు. యోహాను మాట్లాడుతూ దేవుని నమ్మిన ప్రతివారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలని బోధించారు. కోశాధికారి దొండపాటి యేసయ్య, యూనియన్ ఉపాధ్యక్షులు డి.యోబు, ఉప కార్యదర్శి గౌతం.చిన్నఎల్లయ్య, దైవజనులు వై ఆశీర్వాదము, అబ్రహం నాయక్, శాంతి వర్ధన్, ఊదర ఏసేబు,తంగిరాల సురేష్, పూర్ణకంటి యాకోబు, సింగ ఆవులయ్య, ఎడవల్లి సింగాఏసులు, పులిగుజ్జు ప్రభుదాసు, చాట్ల విజయ్, సింగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు యువ కేర్ సేవా సైనికులు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులోని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2019లో, షేక్ బాషా గారి దర్శకత్వంలో గుర్రం విజయభాస్కర్ నిర్మించిన ఎవరు అనాధ అను సందేశాత్మక లఘు చిత్రంలో నటించిన బామ్మ ఆల్లురమ్మ కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధ పడుతూ కన్నుమూయగా...నిరుపేద బామ్మకు దహన సంస్కారాలు నిర్వహించడానికి ఆర్థిక సహాయం అవసరం ఉందని యువ కేర్ సభ్యుడు జనార్దన్ అధ్యక్షుడు ఆరీఫుద్దిన్‌ను సంప్రదించారు. ఎవరు అనాధ లఘు చిత్రంలో సామాజిక బాధ్యత వహిస్తున్న స్వచ్ఛంద సంస్థగా పాత్ర పోషించిన యువ కేర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు.. తమ వంతు బాధ్యతగా భావించి దాతల సహకారంతో 10000 రూపాయలను సేకరించి దహన సంస్కారాలకు అందించడం జరిగిందని అధ్యక్షుడు ఆరీఫ్ తెలిపారు. యువ కేర్ సేవా సైనికులు చేసిన సహాయానికి ఇరుగూ పొరుగూ వారు, పలువురు మేధావులు పట్టణ పెద్దలు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో యువ కేర్ సేవా సైనికులు జనార్ధన్,రవి,మాలిక్,హుస్సేన్ పాల్గొన్నారు.

అద్దె గర్భంతో ఒంగోలు జాతి కోడెదూడ జననం

విజయం సాధించిన చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రం వైద్యులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రంలో ఒంగోలు జాతి పశు సంపద అభివృద్ధిలో భాగంగా అద్దె గర్భం ద్వారా మేలు జాతి కోడెదూడలను అభివృద్ధి చేసినట్లు క్షేత్ర డిడి రవికుమార్ తెలిపారు బొల్లాపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం గోశాల ఆవులో ఒంగోలు జాతి పిండాన్ని చదలవాడ పశువు ఉత్పత్తి క్షేత్రం వైద్యులు ఎం సోమశేఖర్ పిండ గర్భధారణ ప్రక్రియ ద్వారా విజయ వంతంగా ప్రవేశపెట్టగా ఆవు గర్భం దాల్చి బుధవారం మేలు జాతి ఒంగోలు కోడె దూడకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా డిడి రవికుమార్ మాట్లాడుతూ సాధారణంగా సహజ పద్ధతుల్లో ఆవు గర్భం దాల్చి దూడ పుట్టడానికి 9 నెలలు సమయం పడు తుందన్నారు ఒక ఆవు తన జీవితకాలంలో 8 నుండి 10 దూడల వరకు జన్మనివ్వడం జరుగుతుందన్నారు ఒంగోలు జాతి అమూల్యమైన జన్యు వనరులను అతివేగంగా వృద్ధి చేయుటకు ఐవిఎఫ్ పెండ మార్పిడి పద్ధతితో ఏటా ఒక మేలు జాతి ఆవు నుంచి 150 పిండాలు దాకా ఉత్పత్తి చేసి 50 నుంచి 60 వరకు దూడలను పొందవచ్చని అందులో భాగంగా చదలవాడ పశు ఉత్పత్తి క్షేత్రంలో ప్రయోగాత్మకంగా ఐవిఎఫ్ పద్ధతి ద్వారా ఒంగోలు మేలు జాతి పశుసంపదను అభివృద్ధి చేసి ఒంగోలు జాతి అభివృద్ధికి పునరుద్జీవం పోశామన్నారు. మధునాతన సాంకేతిక ద్వారా ఒంగోలు జాతి జన్యు పరిరక్షణ లక్ష్యముగా చేపట్టిన ప్రయోగం విజయవంతమైందన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ పశువైద్యులు డాక్టర్ శ్రీమన్నారాయణ మేలు జాతి ఒంగోలు ఆవు నుండి అండాలను సేకరించగా లాంగ్ ఫామ్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ వాటిని ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ తో మేలు జాతి ఆంబోతు వీర్యంతో ఫలదీకరణ చేసి ఏడు రోజులు ప్రయోగశాలలో శాస్త్రీయ విధానంలో పిండాలుగా మార్చి ద్రవ నత్రజనిలో భద్రపరచడం జరిగిందన్నారు సరోగసి అద్ద గర్భం ఆవును కోలలపూడి పశు వైద్యులు డాక్టర్ మాధవి లత ఎంపిక చేయగా ఆవు ఎదకు వచ్చిన ఏడో రోజున భద్రపరిచిన పెండాన్ని అద్దెగర్భంలోకి ప్రవేశపెట్టడానికి చదలవాడ పశువు ఉత్పత్తి క్షేత్రం పశువైద్యులు డాక్టర్ సోమశేఖర్ తమ సేవలను అందించడం జరిగిందన్నారు అంతేకాకుండా డాక్టర్ ఎం శ్రీనివాసరావు ఐవిఎఫ్ పిండ గర్భధారణ విధానాన్ని క్షేత్ర స్థాయిలో ప్రాచుర్యం గావించుటకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్త కార్యచరణ ద్వారా రాష్ట్రీయ గోకుల మిషన్‌లో భాగంగా ఐవి ఎఫ్ పిండ గర్భధారణ పథకం చేపట్టి దేశీయ జాతుల పిండాలు ఉత్పత్తి చేసి వాటి పరిరక్షణ కొరకు దోహదపడుతుందన్నారు ఉత్పత్తి చేసిన దూడను పశుక్షేత్రంలో పలువురు పశు వైద్యులు క్షేత్ర అధికారులు సందర్శించి ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ బాబు సహాయ సంచాలకులు డాక్టర్ పద్మావతి పశువైద్యులు సోమశేఖర్ విజయ్ కుమార్‌రెడ్డి మాధవీలత తదితరులు ఉన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా సర్వమత ప్రార్థనలు

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని పలు గ్రామాలలో సర్వమత ప్రార్థనలు ఆ పార్టీ శ్రేణులు బుధవారం చేశారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు త్వరగా జైలు నుండి బయటికి రావాలని పట్టణంలోని శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలోనూ, సిఎస్ పురం రోడ్డు నందు గల దర్గా లోను, డివి పాలెం చర్చిలోను మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరిల ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. అలాగే మండలంలోని వీరభద్రపురం, బోడవాడ సర్పంచ్ ల ఆధ్వర్యంలో దేవాలయములో పూజలు నిర్వహించి చంద్రబాబు నాయుడు జైలు నుండి త్వరగా విడుదల కావాలని కోరుకున్నారు. అలాగే పడమరకట్ల కింద పల్లి శివాలయంలో గట్ల కొండారెడ్డి ఆధ్వర్యంలో, బొట్లగూడ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యం లోను, కంబాలదిన్నె పోలేరమ్మ దేవస్థానంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రికార్డు సృష్టించిన 'వరికూటి'

విశాలాంధ్ర-శింగరాయకొండ : కొండెపి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు తన స్టైల్లో రికార్డు సృష్టించారు. అనుకున్నదానికంటే మునుపే జగనన్న ఆదేశించిన గడపగడపకు వైఎస్ఆర్ ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమం పూర్తయిందని అధికారికంగా ప్రకటించిన మొదటి ఇన్‌చార్జి బహుశా వరికూటే కావచ్చు. 16 నెలల పాటు అకుంఠిత దీక్షతో సాగించిన ఈ కార్య క్రమానికి ప్రజలనుండి విశేషస్పందన లభించింది. ఇన్‌చార్జిగా నియమితులయిన వెంటనే వరికూటి అశోక్‌బాబు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ 16నెలల్లో ఎన్నో అవాంతరాలు, అభ్యంతరాలు ఆయనకు ఎదురయ్యాయి. వేటినీ లక్ష్య పెట్టలేదు. విమర్శించినా, పొగిడినా సమానంగా తీసుకుని ముందుకు సాగారు. నియోజకవర్గంలోని టంగుటూరు మండలం జమ్ములపాలెం గ్రామంలో మిగిలిన 40 గడపలను సందర్శించి కార్యక్రమం పూర్తయినట్లు అధికారికంగా ప్రకటించారు. తన గడపగడపకు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని 90 సచివాలయాల పరిధిలో లక్షా 3వేల 616 గడపల్లో ప్రజానీకాన్ని ఆయన చిరునవ్వుతో పలకరించారు. ప్రభుత్వ పథకాలు వారికెంత మాత్రం అందుతున్నాయో తెలుసుకున్నారు. అవసరమైన చోట ప్రభుత్వ గ్రాంట్‌తో పనులు చేయించారు. ఈచొరవ వలన ప్రతి సచివాలయం పరిధిలోనూ 20లక్షల రూపాయల గ్రాంటు మంజూరు అయింది.229 రోజుల పాటు ఈకార్యక్రమాన్ని వరికూటి నిర్వహించారు. వరికూటి అకుంఠిత దీక్షపట్ల కార్యకర్తలలో ప్రశంసలు లభించాయి. టంగుటూరు మండలం జమ్ములపాలెంలో బుధవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో వైసిపి నాయకులు చింతపల్లి హరిబాబు, రావూరి ప్రవీణ్, కొమ్ము సురేంద్ర, టంగుటూరు రామకృష్ణ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో కాంస్య పతకం

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని జమ్మలపాలెం హైస్కూలుకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు హర్యానాలోని రోతక్ ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని, ఎంతో కష్టపడి ప్రాక్టీస్ చేసి అంతంత మాత్రం సౌకర్యాలు ఉన్నప్పటికీ చెప్పిన విధంగా ప్రాక్టీస్ చేస్తూ ఈరోజు జాతీయ స్థాయిలో కాంస్య పతకం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని పిడి టి అశోక్ బాబు తెలిపారు. జమ్మలపాలెం హైస్కూల్ ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కే శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాల లాగా ఈ యొక్క చిన్న గ్రామం నుంచి జాతి స్థాయి క్రీడాకారులని తయారు చేసినటువంటి పిడి అశోక్ బాబుని క్రమశిక్షణగా శిక్షణ తీసుకొని కటోరమైన శ్రమ చేసి ఇసుక నేలలో, గడ్డిలో కఠినమైనటువంటి ప్రాక్టీస్ చేశారని అందువల్లనే జాతీయ స్థాయిలో డి.అవినాష్ పథకం తీసుకురావడం గర్వకారణంగా భావిస్తున్నామని, ఈ యొక్క స్కూలుకి గ్రామానికి, ఈ యొక్క జిల్లాకి మంచి పేరు తీసుకువచ్చాడని కనుక విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ ఆటలతో ఆరోగ్యం వస్తుందన్నారు. ఇదే సందర్భంలో స్కూల్ స్టాఫ్ మొత్తం సుకన్య సరస్వతి అన్నపూర్ణ విజయలక్ష్మి రవణమ్మ రాబర్ట్ సార్ రమేష్ శ్రీను నారాయణ గ్రామస్తులు మెడల్ సాధించిన సాధించినటువంటి విద్యార్థిని, శిక్షణ ఇచ్చినటువంటి టి.అశోక్ బాబుని అభినందించారు. పిడి అశోక్ బాబు మాట్లాడుతూ శిక్షణని, చిన్న చిన్న ఆర్థిక సహాయాన్ని వ్యాయామ ఉపాధ్యాయుడిగా నేను చేస్తున్నప్పటికీ జమ్మల పాలెం గ్రామానికి చెందినటువంటి మక్కిన వెంకటరావు, కాగుటూరి పాలెం సర్పంచ్ అభ్యర్థి కే వెంకటరావు, గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు జాతియ స్థాయి పోటీలకు పోవడానికి ఆర్థిక సహాయం చేసినందుకు పిడి అశోక్ బాబు స్కూల్ యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

వ్య.కా.సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈ నెల 17న కొత్తపట్నంలో జరుగుతున్నాయని ఈ మహాసభల్లో వ్యవసాయ కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రావు పేర్కొన్నారు. ఒంగోలు మండల వ్యవసాయ కార్మిక సంఘం మమాసభ బుధవారం కరవాదిలోని జీవరత్నం స్థూపం వద్ద పులి సుజాత అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షులు ఎస్‌డి మౌలాలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మండల, నియోజకవర్గ మహాసభలు జరుగుతున్నాయని వాటిని ముగించుకొని వాటిని ముగించుకొని ఈ నెల 17న జిల్లా మహాసభ కొత్తపట్నంలో జరుగుతుందని తెలిపారు. అదే విధంగా 25,26,27 తేదీల్లో రాష్ట్ర మహాసభలు బాపట్లలో జరగనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభలలో వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ కార్మికులను ఆదుకునేందుకు ఈ మహాసభల్లో తీర్మానాలు చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామనాన్నరు. అనంతరం ఒంగోలు మండల సమితి 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గద్దె సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా పైకం సుధాకర్, కార్యదర్శిగా గరికపూడి సుధాకర్, సహాయ కార్యదర్శి చింతలకుంట రమేష్, కోశాధికారి పులి సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాబు జైలు నుంచి విడుదల కావాలి

విశాలాంధ్ర- వెలిగండ్ల: మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జైలు నుంచి త్వరగా రావాలని కోరుతూ ప్రార్థన నిర్వహించారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల మండలం నందు వివిధ ప్రార్థన మందిరాల్లో ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ యద్దనపూడి సాల్మన్ రాజ్ చంద్రబాబు త్వరగా బయటికి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ వెలిగండ్ల చర్చిలో ప్రార్థన చేశారు. అన్ని గుడిలలో చర్చలలో మసీదులలో ప్రార్థనలు నిర్వహించారు. మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ అన్యాయంగా అక్రమంగా కేసులు బనాయించి అభాసుపాలు చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు కక్ష సాధింపు చర్యలు తగవన్నారు.